**50 వేల కార్నియా మార్పిడులు చేసిన మైలురాయిని జరుపుకుంటున్న**

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

గౌరవ అతిథిగా విచ్చేసిన ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ

మరియు విజ్ఞాన మరియు సాంకేతిక శాఖామాత్యులు శ్రీ సి దామోదర్ రాజనరసింహ

తన పరివర్తక కార్నియా మార్పిడి శస్త్రచికిత్సగురించి మాట్లాడిన

భారత పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు

పత్రికా ప్రకటన

**హైదరాబాద్, అక్టోబర్ 16, 2024:** ప్రపంచంలో ఏ నేత్ర సంరక్షణా సంస్థకూడా ఎన్నడూ సాధించని విధంగా అత్యధిక కార్నియా మార్పిడులు (50 వేలు) చేసిన విశిష్టతను ఎల్విపిఇఐలో కార్నియా సంరక్షణకు అత్యుత్తమ కేంద్రమయిన శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ సాధించింది. ఇది ఎల్విపిఇఐని ప్రపంచంలోని అత్యధిక పరిమాణ కార్నియా సంరక్షణా కేంద్రాలలో అగ్రగామిగా నిలబెట్టింది. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ తన కల్లం అంజిరెడ్డి ప్రాంగణంలో ఈ మైలురాయి వేడుకను జరుపుకున్నది.

భారతదేశంలోని వయోజన జనాభాలో దాదాపు 2% అంధులు మరియు దాదాపు 13% దృష్టి వైకల్యం ఉన్నవారు. **భారతదేశంలో 50 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో అంధత్వానికి కార్నియా అపారదర్శకత రెండవ ప్రధాన కారణం - మరియు చిన్నవారిలో ప్రధాన కారణం.** ఇన్ఫెక్షన్, ఘాతం లేదా ఇతర హాని కార్నియాను అపారదర్శకం చేసి, వ్యక్తిని అంధుడిని చేస్తుంది. అటువంటి కేసులలో, కార్నియా మార్పిడి ఒక పరిష్కారం కావచ్చు. ఇందులో మసకబారిన కార్నియా ఒక దాత టిష్యూతో మార్పిడి చేయబడుతుంది.

శ్రద్ధాపూరితమైన సర్జన్ల బృందం మరియు విస్తారిత బృందం మరియు ప్రపంచవ్యాప్తంగా తమ నిధులు, సమయం మరియు ప్రతిభను ఉదారంగా వెచ్చించే మా మద్దతుదారులు మాపై ఉంచిన విశ్వాసంవలన ఈ బృహత్తరమైన విజయం సాధ్యమయింది. విలువైన టిష్యూను దానం చేయాలని ఎంచుకున్న కార్నియా దాతల కుటుంబాలు చూపిన ఉదారతవలన మాత్రమే ఇదంతా సాధ్యమయింది.

ఈ సందర్భంగా శ్రీ సి దామోదర్ రాజనరసింహగారు “ “ అన్నారు.

వేడుకలలో భాగంగా:

- ఎల్విపిఇఐ-స్థాపనాధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావు ఈ మైలురాయిని చేరుకోవడంలోని ప్రయాణాన్ని సభకు వివరించారు.
- ఎల్విపిఇఐ-ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ భారతదేశంలో నేత్రనిధి ప్రస్తుత స్థితి మరియు ముందుకు సాగే మార్గంగురించి మాట్లాడారు.
- శాంతీలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా ప్రవీణ్ కృష్ణ పరిణామం చెందుతున్న సాంకేతికతలతో కార్నియా మార్పిడిలో భవిష్యత్తు అవకాశాలను తెలియజేసారు.

ఎల్విపిఇఐ నేత్రనిధి వ్యవస్థ ఈ మైలురాయి సాధ్యపడటంలో సంవత్సరాలుగా నిరంతర మద్దతునిచ్చిన కీలక భాగస్వాములకు మరియు వాటాదారులకు ధన్యవాదాలు తెలిపారు.

మా స్థాపనాధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావు తన భావాలను వ్యక్తీకరిస్తూ, "మేము ఈ ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు, అనేక సంశయవాదులు మమ్మల్ని నిరుత్సాహపరిచారు. ఈ శంకించేవారినందరినీ తప్పుగా నిరూపించినందుకు నేను సంతోషిస్తున్నాను. అనేక మెలికలు మరియు మలుపులతో కూడి, ప్రతి మలుపులో నేర్చుకున్న పాఠాలతో జరిగింది ఈ ప్రయాణం. సంవత్సరాలుగా అవిరామంగా పనిచేసిన నా బృందాన్ని చూసి నేను గర్విస్తున్నాను, ఈ మైలురాయి చేరిన సందర్భంగా వారిని అభినందిస్తున్నాను," అన్నారు.

ఎల్విపిఇఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ ఈ మహత్వపూర్ణ సమయంలో తన భావాలను పంచుకుంటూ, "ఈ మైలురాయి డా జి ఎన్ రావు దృఢ సంకల్పం మరియు తమ సమయం, ప్రతిభ మరియు ధనంతో మాకు మద్దతునిచ్చిన భారతదేశంలోని మరియు విదేశాలలోని అనేక వ్యక్తులు, సంస్థలవలన సాధ్యమయింది. వారి మద్దతు మరియు మార్గదర్శకత్వానికి వారిలో ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు. ఈ అద్భుతమైన బృందాన్ని చూసి నేను గర్విస్తున్నాను," అన్నారు.

శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా ప్రవీణ్ వడ్డవల్లి సంస్థ లక్ష్యాన్ని పునరుద్ఘాటిస్తూ "విజ్ఞాన సరిహద్దులను ముందుకు తీసుకు వెళుతూ, కార్నియా వ్యాధులున్నవారికి అత్యంత సముచిత చికిత్సను అందుబాటులో ఉంచడంపై శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ కేంద్రీకరిస్తుంది," అన్నారు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** "అవసరమున్నవారందరికీ అందుబాటులో ఉండే అత్యుత్తమ మరియు న్యాయబద్ధ నేత్ర సంరక్షణా వ్యవస్థను రూపొందించడం" అనే ఉద్దేశ్యంతో 1987 సంవత్సరంలో స్థాపించబడిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం, , అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం.

ఈ ఉద్దేశ్య సాధనలో, ఎల్విపిఇఐ వైద్యులు మరియు శాస్త్రవేత్తలు అత్యాధునిక నేత్ర పరిశోధన దిశలో కృషి చేస్తారు. తన ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ద్వారా, సంస్థ ఇప్పటివరకూ 3 కోట్ల 89 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం. మరింత సమాచారానికి సంస్థ వెబ్ సైట్ www.lvpei.org చూడండి.

శాంతీలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ (ఎస్ఎస్సిఐ) ఎల్విపిఇఐ రూపొందించిన అత్యుత్తమ సంస్థలలో మొదటిది. ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రంగా ఊహించిన ఈ కేంద్రం ప్రపంచంలో కార్నియా సంబంధిత వైకల్యం మరియు అంధత్వాల ప్రధాన కారణాలు మరియు రూపాలను ప్రభావితం చేయడానికి కృషి చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా కార్నియా సంరక్షణ సౌకర్యాల సామర్థ్య నిర్మాణం మరియు అభివృద్ధికి ఇది ఒక ప్రధాన వనరు. ప్రపంచంలోని అతి పెద్ద కార్నియా సేవలను ఇది నిర్వహిస్తున్నది, సంరక్షణ నాణ్యత మరియు అందుబాటుకు గణనీయమైన సహకారాన్ని అందిస్తున్నది మరియు అత్యధిక నాణ్యతగల శిక్షణా కార్యక్రమాలు మరియు పరిశోధనలో నాయకత్వం వహిస్తున్నది.